



# కరపత్రం

SINCE 2014

మంగళవారం జనవరి 21 2025 సంపుటి :0 సంచిక : 100 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు: 4


# దావోస్‌లో ఇద్దరు తెలుగు సీఎంల భేటీ



స్విట్జర్లాండ్ లోని దావోస్ లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు తెలుగు రాష్ట్రాల నుంచి ఇద్దరు సీఎంలు మంత్రులు హాజరయ్యారు. మంత్రులతో కలిసి దావోస్ పర్యటనకు వెళ్లిన సమయంలో అరుదైన కలయిక జరిగింది. జ్యూరిచ్ చేరుకున్న ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం.. అదే ఎయిర్ పోర్టులో అప్పటికే అక్కడ ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. తెలుగు రాష్ట్రాల ఇద్దరు సీఎంలు, మంత్రులు ఒకే చోట కలిసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. చిత్రంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రులు లోకేష్, శ్రీధర్ బాబు, కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహననాయుడు ఉన్నారు. మంత్రి శ్రీధర్ బాబు భుజంపై చేతులేసి.. షేక్ హ్యాండ్ ఇస్తున్నారు సీఎం చంద్రబాబు. ఉదయం జ్యూరిచ్ ఎయిర్ పోర్టులో వీళ్ల మీటింగ్ జరిగింది.తెలుగు రాష్ట్రాలకు పెట్టుబడులపై లక్ష్యంగా.. తెలంగాణ, ఏపీ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, అధికారుల బృందం దావోస్ లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరైంది.

## అమెరికాలో కాల్పులు..

### హైదరాబాద్ యువకుడి మృతి



హైదరాబాద్: అమెరికాలో కాల్పుల కలకలం చోటుచేసుకుంది. ఈ ఘటనలో హైదరాబాద్‌కు చెందిన ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. చైతన్యపురి పరిధిలోని ఆర్కేపురం గ్రీన్ హిల్స్ కాలనీకి చెందిన కొయ్యాడ చంద్రమౌళి కుమారుడు రవితేజ మృతి చెందాడు. అతడి మరణవార్త విని కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. 2022 మార్చిలో అమెరికా వెళ్లిన రవితేజ మాస్టర్స్ పూర్తి చేసి ఉద్యోగ అన్వేషణలో ఉన్నాడు. వాషింగ్టన్‌లో దుండగుల కాల్పుల్లో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు.

## రైతుల అరెస్ట్..

### గ్రామంలోకి పోలీసులు రాకుండా ముళ్ల కంచె వేసిన స్థానికులు



2లో

- నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూర్ మండలం మైలారంలో స్థానికులు ఆందోళనకు దిగారు.
- 'మైనింగ్ వద్దు.. గుట్ట ముద్దు' అనే నినాదంతో రైతులు నేటి నుంచి రిలే నిరాహార దీక్షలకు సిద్ధమయ్యారు.
- దీంతో ముందస్తుగా పలువురు రైతులు, స్థానికులను పోలీసులు అరెస్ట్ చేసి పీఎస్‌కు తరలించారు.

తమ గ్రామానికి చెందిన రైతులను అక్రమంగా అరెస్ట్ చేశారని.. వారిని వెంటనే విడుదల చేయాలని స్థానికులు డిమాండ్ చేశారు. పెద్ద ఎత్తున మహిళలు, రైతులు రోడ్డుపైకి చేరి నిరసనకు దిగారు.

## ప్రొఫెసర్ హరగోపాల్ అరెస్టు..

### ఇదేనా మీరు చెప్పిన సోకాల్డ్ ప్రజాపాలన..!

### రేవంత్ రెడ్డిని నిలదీసిన హరీశ్‌రావు

హైదరాబాద్ : నాగర్‌కర్నూల్ జిల్లా మైలారంలో మైనింగ్‌కు వ్యతిరేకంగా గ్రామస్తులు చేస్తున్న నిరసనకు మద్దతు తెలిపేందుకు వెళ్లిన పౌరహక్కుల నేత, ప్రొఫెసర్ హరగోపాల్‌ను అరెస్టు చేయడం అమానుషం.. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రజా పాలన, ప్రజాస్వామ్య పునరుద్ధరణ అంటూ గప్పాలు కొట్టి, ఇప్పుడు ప్రజల తరపున పోరాటం చేస్తున్న ప్రజా సంఘాల నాయకుల గొంతులు నొక్కడం అమానుషం అని మండిపడ్డారు.



2లో

## కాకుల్లా ఏకం కావాలి..


### రేవంత్ రెడ్డికి చుక్కలు చూపించాలి..

### కార్మికులకు కేటీఆర్ పిలుపు



2లో

## మందుబాబులకు గుడ్‌న్యూస్.. మళ్లీ అందుబాటులోకి కింగ్‌ఫిషర్ బీర్లు




2లో

రాష్ట్రంలోని మందుబాబులకు గుడ్‌న్యూస్.. తెలంగాణలో మళ్లీ కింగ్‌ఫిషర్ బీర్లు అందుబాటులోకి రాబోతున్నాయి. రాష్ట్రంలో కింగ్‌ఫిషర్, హెన్‌కిన్ బీర్ల సరఫరాను పునరుద్ధరిస్తున్నట్లు వాటి తయారీ సంస్థ అయిన యునైటెడ్ బ్రేవరీస్ వెల్లడించింది. రాష్ట్ర ప్రభుత్వంతో చర్చల అనంతరం బీర్ల సరఫరాలపై సోమవారం తన నిర్ణయాన్ని ప్రకటించింది.

## 'గవర్నర్ ప్రతిభా పురస్కారాలు-2024'..

## ప్రకటించిన రాజ్‌భవన్

- 'గవర్నర్ ప్రతిభా పురస్కారాలు-2024' అవార్డులను తెలంగాణ గవర్నర్ కార్యాలయం ప్రకటించింది.
- ఈ అవార్డులకు ఎంపికైన 8 మంది జాబితాను వెల్లడించింది.




2లో

- వివిధ రంగాల్లో సేవలందించిన వ్యక్తులు, సంస్థలకు ఈ అవార్డులను ప్రదానం చేస్తారు.
- ఈ నెల 26న తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ అవార్డులను అందించనున్నారు.

## ప్రభుత్వ పథకాలపై

### భారాస దుష్ప్రచారం తగదు: ఆది శ్రీనివాస్

**ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.**

హైదరాబాద్: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం వ్యవసాయ కూలీలకు రూ.12వేల ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాలపై భారాస నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.
"2014 నుంచి 2023 వరకు రాష్ట్రంలో 6,121 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు.



2లో

# మన కాలపు హరిశ్చంద్రుడు

1987 ఫిబ్రవరి మాసం. పొద్దు గూకే వేళ అప్పుడే చలి ముసురుకుంటా వుంది. తెనాలి సత్యనారాయణ టాకీస్ రోడ్‌లో వుండే బాబు రికార్డింగ్ షాపు వచ్చిపోయే కస్టమర్లతో సందడిగా వుంది. పూటుగా మందు తాగిన ఇద్దరు ఆగంతకులు రికార్డింగ్ షాపు యజమాని ఉమామహేశ్వరరావు గారి ఎదురుగా నిల్చున్నారు. వారిలో సన్నగా బక్క పల్చగా వున్న వ్యక్తి 'ఏమండీ, మీ దగ్గర ఏమేమి క్యాసెట్లు దొరుకుతాయి?' అని అడిగాడు. వాళ్ల వాలకం చూసిన యజమాని 'అసలు నీకేం కావాలో ముందు చెప్పవయ్యా?' అన్నారు నిరాసక్తంగా. 'హరిశ్చంద్ర పద్యాలు డి.వి., బండారువి కాక, ఇంకెవరివైనా దొరుకుతాయా?' అడిగాడా వ్యక్తి. తలవంచుకొని ఏదో పని చేసుకుంటున్న ఉమా గారు, 'ఆ వున్నాయయ్యా! కెవి రెడ్డి, అరిగెల జేమ్సు, ఈ నడుమ కొత్తగా పాడుతున్న బండారు గారి కుమారుడు రవి కుమార్‌వి ఇవ్వమంటారా,' అన్నాడు కొంచెం ఆసక్తిగా. మళ్ళీ తనే 'ఈమధ్య చక్కగా పాడుతు న్నాడని పేరొచ్చిన చీమకుర్తి నాగేశ్వరరావు క్యాసెట్ చేయాల నుకున్నాము. ఆయన మాకు దొరకలేదయ్యా' అన్నారు కించిత్ బాధ పడుతూ. ఆయన మాటలు వింటున్న ఆగంతకుడు కిలకిలా నవ్వుతూ, 'సార్! నేనేనండీ ఆ చీమకుర్తిని' అన్నాడు. ఆ షాపు యజమాని సంతోషానికి అవధులు లేకపోయాయి. తెనాలి లోనే వుంటూన్న హార్మోనిస్ట్ అంకయ్య గారిని అప్పటి కప్పుడే పిలిపించి, హరిశ్చంద్ర పాత్ర వారణాసి, కాటిసీను పద్యాలు ఏకపాత్రగా, ఏకధాటిగా చీమకుర్తి చేత పాడించి రికార్డు చేశారు ఉమామహేశ్వరరావు గారు. ఆ రోజు అర్ధరాత్రి వరకూ వారణాసి, కాటి సీను లోని జాషువా పద్యాలు కొత్త రాగాలతో అద్భుతంగా పాడాడు చీమకుర్తి. 'ఇదంతా నిన్న మొన్ననే జరిగినట్లుందండీ.
మళ్లీ పుడతాడా అటువంటి మహా నట గాయక చక్రవర్తి!' కళ్ళు చెమర్చుతుండగా ఈ అపురూప జ్ఞాపకాన్ని నెమరు వేసుకున్నారు బాబు రికార్డింగ్ యజమాని ఉమామహేశ్వరరావు గారు. చీమకుర్తి తన జీవితంలో మొదటి సారి ఇచ్చిన రికార్డింగ్ అది. తన స్వంత బాణీలో పద్యాలు పాడి 'ఎవరీ చీమకుర్తి' అని అందరూ ఉలికిపడే విధంగా తెలుగు పద్య నాటక ప్రపంచాన్ని సంభ్రమానికి గురి చేసిన వాడు. ఇప్పుడా క్యాసెట్‌ని ఎవరెవరో యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. మిలియన్స్ వ్యూస్‌గా వైరలయ్యి డబ్బులు సంపాయించి పెడుతోంది వాళ్ళకు. కానీ అంత ప్రయాసపడి ఆ క్యాసెట్‌ను రికార్డింగ్ చేసినవారికి గానీ, తన మధుర గాత్రంతో శ్రోతలను ఉర్రూతలూగించిన చీమకుర్తి సంబంధీకులకు గానీ ఏ ప్రయోజనం లేకపోయింది. 'వెంట వచ్చునది అదే యశస్సు, సత్యము' అని ఆయనే పాడినట్లు, కీర్తి మాత్రమే మిగిలుంది.
అది 2002వ సంవత్సరం. ఏప్రిల్ నెల ఎండలు మండిపోతున్నాయి. కడప పాత బస్టాండ్‌లో పోస్టర్లు వేశారు%-% పెద్ద చెప్పులిలో ఎల్లమ్మ తిరునాళ్ల సందర్భంగా హరిశ్చంద్ర నాటకం వేస్తున్నారని, 'వారణాసి' హరిశ్చంద్రుడుగా చీమకుర్తి నాగేశ్వరరావు వస్తున్నాడని. ఆ కరువు సీమలో చుట్టుపక్కల వందల గ్రామాల నుంచీ వేలమంది ప్రజలు చెప్పులి ఎల్లమ్మ తల్లి తిరునాళ్లకు హాజరవుతారు. ఎంతో భక్తితో ఎల్లమ్మ తల్లిని సేవించుకుని, ఆ రాత్రి ప్రదర్శించే నాటకాన్ని చూసి, తెల్లవారి గ్రామాలకు తరలిపోతారు. ఆరోజు 'సత్యహరిశ్చంద్ర నాటకం'లో ఆంధ్ర దేశంలో పేరు గాంచిన ఉద్దండులైన నటీనటులు%-% గుమ్మడి విమల కుమారి, బద్వేలు శ్రీహరిరావు, విజయరాజు, వై. గోపాలరావు, రామచంద్ర నాయుడు మొదలైన ఎందరో పెద్దలు ఉన్నారు. నేను కడపలో నా పనులు ముగించుకుని రాత్రి సమయానికి చెప్పలమ్మ తిరునాళ్ళు జరిగే చోటుకు చేరుకున్నాను. అక్కడ మేకప్ రూంలో చూస్తే చీమకుర్తి కనిపించలేదు. విచారిస్తే, 'ఎక్కడో తాగి పడిపోయి వుంటాడు, చూడు పో' అని నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు అక్కడున్న వాళ్ళు. అప్పటికి నాటకం మొదలై 'వేట సీను' హరిశ్చంద్రుడుగా గుమ్మడి విమల కుమారి అద్భుతంగా పాడి దిగినారు. 'అడవి సీను' హరిశ్చంద్ర పాత్రధారి బద్వేలు శ్రీహరి రావు వేదిక ఎక్కినారు. కానీ 'వారణాసి' హరిశ్చంద్రుడి జాడే లేదు. తరువాత వారణాసి సీను కాబట్టి ఇప్పుడాయన మేకప్పు వేసుకుంటూ వుండాలి. సరే ఎక్కడైనా పడుకుండిపోయాడే మోనని, ఆయన్ని వెతుకుతూ వేదిక చుట్టూ తిరు గుతూ వున్నా. అక్కడ ఒక చోట 'అబ్బ చీమలు! దానికి తోడు ఉబ్బగా ఉంది. అట్లా విసురు వెంకమ్మా!' అంటున్న గొంతు వినపడింది. అక్కడ, పుట్ట పక్కనే నేలపై తువ్వాలు పరుచు కుని, చీమకుర్తి పడుకుని వున్నాడు. 'అన్నా! ఇక్కడున్నావా? అడవి సీను అయిపోవచ్చింది!' అన్నాను. 'అయ్యా వచ్చావా? ఆ కాంట్రాక్టర్ రెడ్డి కనపడలేదా? కనీసం అన్నం కూడా పెట్టించలేదయ్యా!' అన్నాడు ఎంతో బాధగా. ఆయనని వెంటపెట్టుకొని పోయి అన్నదానం దగ్గర భోజనం పెట్టించి, మేకప్ రూమ్ దగ్గరకి వచ్చాము. అడవి సీను అయి పోయింది.హడావిడిగా మేకప్ ముగించుకుని వేదిక ఎక్కినాడు చీమకుర్తి. ప్రక్కన చంద్రమతీ లోహితాస్య నక్షత్రక సమేతంగా వారణాసి ఘట్టంలోకి ప్రవేశించినాడు. 'దేవీ కష్టము లెట్లుండిననూ, పుణ్యక్షేత్రమైన వారణాసిని దర్శించితిమి చూడూ, ఈ వారణాసీ,' అని డైలాగు చెప్పి, 'భక్తయోగపదన్యాసి వారణాసి' అని పాడగానే జనం వన్స్‌మోర్ వన్స్‌మోర్‌లు కొడుతూ చప్పట్లూ కేకలతో ఆ ప్రాంతం హోరెత్తిపోయింది! తిరిగి అదే పద్యాన్ని భాగేశ్వరీ రాగంలో సమ్మోహనంగా పాడాడు చీమకుర్తి. పద్యాల ప్రభంజనం మొదలయ్యింది! 'అంతటి రాజచంద్రునకు ఆత్మజవై %-% కకుబంత కాంత విశ్రాంత యశోవిశాలుని త్రిశంకు నృపాలుని యిల్లు జొచ్చి' అని చీమకుర్తి ముఖారి రాగం హెచ్చు స్థాయిల్లో పాడుతుంటే వింటున్న జనం ఏడుస్తున్నారు.

# మందుబాబులకు గుడ్‌న్యూస్.. మళ్లీ అందుబాటులోకి కింగ్‌ఫిషర్ బీర్లు

తీసుకుంటామని తెలపడంతో వినియోగదారులు, కార్మికులను దృష్టిలో ఉంచుకుని కంపెనీ వెనక్కి తగ్గినట్లు యునైటెడ్ బ్రేవరీస్ తెలిపింది. ప్రభుత్వ హామీతో బీర్ల సరఫరాను పునరుద్ధరిస్తున్నట్లు ప్రకటించింది. ధరల పెంపు, బకాయిలపై రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయం తీసుకుంటుందని తెలిపింది.రాష్ట్రంలో కింగ్‌ఫిషర్ బీర్లను పునరుద్ధరిస్తున్నామని ప్రకటించిన నేపథ్యంలో యునైటెడ్ బ్రేవరీస్ షేర్ ధర దూసుకెళ్లింది. అప్పర్ సర్క్యూట్‌ను తాకింది. ఒక దశలో ఆరు శాతానికి పైగా పెరిగి ఇంట్రా డేలో రూ.2075 వద్ద గరిష్టాన్ని నమోదు చేసింది. స్టాక్‌మార్కెట్లు ముగిసేసరికి 5.54 శాతం లాభంతో షేర్ ధర రూ.2059.40 వద్ద కొనసాగుతోంది. కంపెనీ మార్కెట్ విలువ ప్రస్తుతం రూ.53.51 వేల కోట్లుగా ఉంది.

# తమ డిమాండ్లపై ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం

మత విద్వేషాలు సృష్టించే ప్రయత్నాల్ని సహించం: అజిత్ పవార్



జల్నా: లౌకిక రాజకీయాలకు తమ పార్టీ కట్టుబడి ఉందని.. రాష్ట్రంలో మతపరమైన విద్వేషాలను వ్యాప్తి చేసే ప్రయత్నాలను సహించబోమని మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్ అన్నారు. సోమవారం ఆయన జాల్నాలో జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తన సారథ్యంలోని ఎన్సీపీలో కళంకిత వ్యక్తులకు చోటు ఉండదని తేల్చి చెప్పారు. "మహారాష్ట్ర ఎప్పుడూ ప్రగతిశీల ఆలోచనలు, సామాజిక సామరస్యానికి నిలయం. ఎన్సీపీ ఐక్యమత్యం, లౌకికవాదం వైపే నిలబడుతుంది. వివిధ వర్గాల్లో విద్వేష బీజాలను నాటే వారిని, విభజన రాజకీయాల్లో పాల్గొనేవారిని మేం సహించం. కళంకిత వ్యక్తులను మన పార్టీలో చేర్చుకోవద్దు" అని పార్టీ శ్రేణులను కోరారు.
"రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న మాఝీ లడ్కీ బెహన్ యోజన ఆర్థికంగా వెనుకబడిన మహిళల కోసమే. ఆదాయపు పన్ను చెల్లించే వారు సైతం నెలవారీ నగదు బదిలీ పథకం ప్రయోజనాలను పొందుతున్నారు. తమకు తాముగా వారంతా ఆ ప్రయోజనాన్ని వదులుకోవాలి. అర్హులైన లబ్ధిదారులు వచ్చే నెల నుంచి రూ.1500 చొప్పున అందుకుంటారు" అన్నారు. ఈవీఎంలపై విపక్షాల ఆరోపణలు అర్థంలేనివని కొట్టిపారేసిన అజిత్ పవార్.. స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# కేసు పోలీసుల చేతుల్లో ఉంటే.. మరణశిక్ష పడేది: సీఎం



కోల్‌కతా: దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఆర్జీకర్ ఆస్పత్రి వైద్యురాలిపై హత్యచారం కేసులో దోషి సంజయ్ రాయ్‌కి న్యాయస్థానం జీవిత ఖైదు విధించిన సంగతి తెలిసిందే. దీనిపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. ఈ తీర్పుపై తాను సంతృప్తి చెందలేదని అన్నారు.
"జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనకు సంబంధించిన కేసులో దోషికి మరణశిక్ష విధించాలని మేమంతా డిమాండ్ చేశాం. కానీ, అలా జరగలేదు. ఈ కేసును బెంగాల్ పోలీసుల నుంచి బలవంతంగా సీబీఐకి బదిలీ చేశారు. ఒకవేళ ఈ కేసు దర్యాప్తు బెంగాల్ పోలీసుల చేతుల్లోనే ఉంటే దోషికి మరణశిక్ష పడేలా శాయశక్తులా ప్రయత్నించేవారు. అసలు విచారణ ఎలా జరిగిందో తెలియదు. రాష్ట్ర పోలీసులు విచారించిన ఇలాంటి అనేక కేసుల్లో దోషులకు మరణశిక్ష పడింది. ప్రస్తుత తీర్పు సంతృప్తికరంగా లేదు" అని విలేకరుల ఎదుట సీఎం మమతా పేర్కొన్నారు.
కాగా.. గతేడాది ఆగస్టు 9వ తేదీ రాత్రి ఆర్జీకర్ ఆసుపత్రి సెమినార్ రూమ్‌లో ఒంటరిగా నిద్రిస్తున్న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన ప్రకంపనలు సృష్టించింది. ఈ కేసు బెంగాల్ పోలీసుల నుంచి సీబీఐకి బదిలీ అయింది. దీనిలో భాగంగా విచారణ అనంతరం ప్రత్యేక కోర్టుకు అభియోగాలు సమర్పించింది. ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్ పేరును మాత్రమే ఛార్జ్‌షీట్‌లో చేర్చింది.
ఆసుపత్రి ఆవరణలోని సీసీటీవీలో నమోదైన దృశ్యాల ఆధారంగా సంజయ్‌ను ఆగస్టు 10న కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడిని దోషిగా తేల్చింది. శిక్ష ఖరారు చేయడానికి ముందు సంజయ్ తన వాదనలు వినిపించాడు. తాను ఏ నేరం చేయలేదని ఏ కారణం లేకుండానే తనను ఇందులో ఇరికించారని అన్నాడు. తాజాగా కోర్టు అతడికి జీవిత ఖైదును విధించింది.

## పొన్నం ప్రభాకర్, రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి



విద్యార్థి దశలోనే ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించేందుకు ట్రాఫిక్ అవేర్నెస్ పార్కులు అందుబాటులోకి తీసుకొచ్చాం రోడ్డు ప్రమాదాల నివారణ విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలనీ గతంలో రోడ్డు భద్రత అవగాహన పై వారోత్సవాలు ఉండేవి ఇప్పుడు వాటి స్థానంలో రోడ్ భద్రత మాసోత్సవాలు తీసుకొచ్చాం అన్నారురవాణా శాఖ లో కొత్తగా , స్క్రాప్ పాలసీ, ఈవీ పాలసీ తీసుకొచ్చాం విద్యార్థులు మీరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి, మీ తల్లదండ్రులు పాటించేలా అవగాహన కల్పించండి డీపీస్ స్కూల్ లో ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ఏర్పాటు కు సహకరించిన స్కూల్ యాజమాన్యానికి దన్యవాదాలనీపొల్యూషన్ కంట్రోల్ చేయడానికి స్క్రాప్ పాలసీ తెచ్చాం రోడ్ సేఫ్టీ పై విద్యార్థి దశ లో నే ట్రాఫిక్ అవగాహన కల్పించేందుకు పాఠ్య పుస్తకంలో ట్రాఫిక్ అవేర్నెస్ పై ఒక పాఠంగా చేర్చేందుకు ప్రణాళికలు చేస్తున్నాం అన్నారు

# మోహన్ భగవత్ ఎందుకు కేసు పెట్టలేదు




వి. హనుమంతరావు మాట్లాడుతూ అస్సాం లో రాహుల్ గాంధీ పైన కేసు నమోదు చేశారనీ మోహన్ భగవత్ పైన కూడా కేసు నమోదు చేయాలనిమోహన్ భగవత్ స్వాతంత్రం గురించి మాట్లాడిన విషయంలో ఎందుకు కేసు పెట్టలేదనీమోహన్ భగవత్ స్వాతంత్రం అయోధ్యలో రాముడి గుడి కట్టినపుడే నిజమైన స్వాతంత్రం వచ్చిందని అన్నారు, 1947 ఆగస్టు 15 లో రాలేదు అని అన్నారు...సమాజాన్ని, పిల్లలను తప్పుదోవ పట్టించే విదంగా మాట్లాడిన ఆర్.ఎస్.ఎస్ అధ్యక్షులు మోహన్ భగవత్ పై కేసు పెట్టామనీఅంబర్ పేట పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసామనీహోమ్ శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్ లో అంబేత్కర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేశారు.వ్యవస్థలను బీజేపీ, ఆర్.ఆర్.ఎస్ లు వారి ఆధీనంలో ఉన్నాయని అన్నందుకు రాహుల్ గాంధీ పైన అస్సాంలో కేసు పెట్టిన అక్కడి ప్రభుత్వం ఉపసంహరణ చేయాలి..మోహన్ భగవత్, అమిత శాలపై కేసులు పెట్టాలనీ లేకపోతే ఉద్యమాన్ని చేపడుతాం అన్నారు

# ప్రభుత్వ పథకాలపై

## భారాస దుష్ప్రచారం తగదు: ఆది శ్రీనివాస్

మొదటిపేజీ తరువాయి
వారి ఆత్మహత్యలకు కారణమైన గత ప్రభుత్వ నేతలు ఇప్పుడు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. రైతులకు డీలర్ల ద్వారా నాణ్యమైన విత్తనాలు అందిస్తున్నాం. గతంలో తూకంలోనూ లోపాలుండేవి. మూడు, నాలుగు కేజీలు అధికంగా తీసుకునేవారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వంలో అధికంగా తూకం వేయడానికి తావులేకుండా కఠిన నిబంధనలు అమలు చేశాం.
ఇప్పుడు భారాస నేతలు ప్రతి జిల్లాకు వెళ్లి అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. ఇది సరి కాదు. దేశవ్యాప్తంగా రైతులకు ఎప్పుడైనా మేలు జరిగిందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (%=వఝుత్ష్ర =వ౹౹౹ఎ%) నాయకత్వంలో రైతు ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ ముందుకెళ్తాం. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ. 61 వేల కోట్లు రైతుల ప్రయోజనాల కోసం ఖర్చు చేయడమే అందుకు నిదర్శనం" అని ఆది శ్రీనివాస్ తెలిపారు.

# రైతుల అరెస్ట్..

## గ్రామంలోకి పోలీసులు రాకుండా ముళ్ల కంచె వేసిన స్థానికులు

మొదటిపేజీ తరువాయి
అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయకపోతే ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. పురుగుల మందు డబ్బాతో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. మరోవైపు మైలారంలో స్థానికులకు మద్దతు తెలిపేందుకు పౌరహక్కుల నేతలు ప్రొఫెసర్ హరగోపాల్, గడ్డం లక్ష్మణ్ హైదరాబాద్ నుంచి బయల్దేరి వచ్చారు. వారిని వెల్దండ వద్ద పోలీసులు అరెస్ట్ చేసి పీఎస్‌కు తరలించారు.

# 'గవర్నర్ ప్రతిభా పురస్కారాలు-2024'.. ప్రకటించిన రాజ్‌భవన్

మొదటిపేజీ తరువాయి
గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు రంగాలకు చెందిన వారికి ఏటా పురస్కారాలు ఇవ్వాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నిర్ణయించారు. పర్యావరణ పరిరక్షణ, దివ్యాంగుల సంక్షేమం, క్రీడలు, సాంస్కృతిక విభాగాల్లో గత ఐదేళ్లుగా ఉత్తమసేవలు అందిస్తున్న వారికి గవర్నర్ ప్రతిభా పురస్కారాలు ఇవ్వనున్నట్టు గవర్నర్ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం తెలిపారు. సంస్థలు, వ్యక్తులకు వేర్వేరు కేటగిరీల్లో ఈ అవార్డులు ఉంటాయన్నారు. అవార్డు కింద రూ.2 లక్షలు, జ్ఞాపిక ఇవ్వనున్నారు.
అవార్డుకు ఎంపికైన వారు..
దుశర్ల సత్యనారాయణ
అరికపూడి రఘు
పారా ఒలింపిక్ విజేత జీవాంజి దీప్తి
ప్రొఫెసర్ ఎం.పాండురంగారావు, పి.బి.కృష్ణభారతికి సంయుక్తంగా
ధ్రువాంశు ఆర్గనైజేషన్
ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి
ఆదిత్య మెహతా ఫౌండేషన్
సంస్కృతి ఫౌండేషన్

# ప్రొఫెసర్ హరగోపాల్ అరెస్టు..

## ఇదేనా మీరు చెప్పిన సోకాల్డ్ ప్రజాపాలన..!

## రేవంత్ రెడ్డిని నిలదీసిన హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి
సీఎం రేవంత్ రెడ్డి రెడ్డి.. ఇదేనా మీరు చెప్పిన సోకాల్డ్ ప్రజా పాలన అని హరీశ్‌రావు నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యమని చెప్పిన మీరు కంచెలు, ఆంక్షలు, అరెస్టులతో నాటి ఎమర్జెన్సీ పాలనను గుర్తు చేస్తున్నారు. మీ సొంత జిల్లాలోనే ఇంతటి దారుణ పరిస్థితులు ఉంటే, రాష్ట్ర వ్యాప్తంగా ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. మైలారంలో అక్రమ మైనింగ్ జరుగుతోందని గ్రామస్తులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదు.? ప్రొఫెసర్ హరగోపాల్ సహా అరెస్టు చేసిన ప్రజా సంఘాల నాయకులను తక్షణం విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# కాకుల్లా ఏకం కావాలి..

## రేవంత్ రెడ్డికి చుక్కలు చూపించాలి..

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్ : ఒక్క కాకికి కష్టం వస్తే పది కాకుల ఎలాగైతే వాలిపోతాయో.. అలాగే ఒక్క కార్మికుడికి కష్టం వస్తే అందరూ కలిసి ఉద్యమించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ.. రేవంత్ రెడ్డికి చుక్కలు చూపించాలని కార్మికులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ కార్మిక విభాగం క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు.
ఇవాళ ఆవిష్కరించుకున్న క్యాలెండర్ తేదీలు మారే క్యాలెండర్‌గా ఉండిపోకూడదు.. పోరాటాలు చేసే క్యాలెండర్ కావాలి ఇది. ఆటో డ్రైవర్లకు హామీలు ఇచ్చిండు.. కానీ అమలు చేయడం లేదు. ఇవాళ ఆటో డ్రైవర్లు ఓఆర్ఆర్ బయట ఉండాలని అంటుండు. ఆటో వాళ్లకు బతుకుదెవురు లేకుండా చేస్తుండు. మే 1వ తేదీ లోపు 15 రోజులకు ఒక ప్రోగ్రాం తీసుకోవాలి. గిగ్ వర్కర్స్‌తో మీటింగ్ పెట్టాలి. ఆటో డ్రైవర్లు, గిగ్ వర్కర్లకు బడ్జెట్ పెట్టే విధంగా పోరాటం చేయాలి. కార్మిక దినోత్సవం రోజు వరకు అమలు కావాలి. కాకి కష్టం వస్తే.. అన్ని కాకులు గుమిగూడినట్లు మీరు ఏకం కావాలి. ఒక కార్మికుడికి కష్టం వస్తే అందరం కలిసి ఉద్యమించాలి. హైదరాబాద్ నగరంతో పాటు మిగతా జిల్లాల్లో కొత్త కమిటీలు వేసుకోవాలి. పోరాట పటిమ ఉన్నోళ్లు, రేవంత్ రెడ్డికి చుక్కలు చూపించే వాళ్లు రావాలి. ఎవరి మీద ఎక్కువ కేసులు అయితే వారు పెద్ద నాయకులు అవుతారు. పోయింది అధికారం మాత్రమే పోరాట పటిమ కాదు. 420 హామీలను అమలు చేసే దాకా వెంబడపడుదాం.. ఎవర్నీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని కేటీఆర్ తేల్చిచెప్పారు.

# నూతన నేతకు జగన్ గౌడ్ స్వాగతం

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**



నిన్న మేడ్చల్ లో శ్రీమతి జల్లి శైలజ హరినాథ్ గారికి మేడ్చల్ బిజెపి కార్యకర్తలు నాయకులు సన్మానం చేసారు.శ్రీమతి శైలజ గారు మేడ్చల్ మున్సిపాలిటీ నూతన అధ్యక్షురాలుగా బాధ్యత తీసుకున్న సందర్భంగా శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు.మేడ్చల్ సీనియర్ నాయకుడు శ్రీ నారెడ్డి నందారెడ్డి గారి మార్గదర్శనంలో ఎంపీ శ్రీ ఈటెల రాజేందర్ గారి సమక్షంలో శ్రీమతి శైలజ గారు ఇదివరకే బిజెపిలో చేరారు.శ్రీమతి జల్లి శైలజ గారి గిర్మాపూర్ గ్రామం ఇప్పుడు మేడ్చల్ మున్సిపాలిటీలో విలీనమైంది.2014 సం.లో శ్రీమతి శైలజ గారు తెలుగు దేశం పార్టీ నుండి మేడ్చల్ జెడ్పిటిసి గా గెలిచారు.2014 లో టి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత శ్రీమతి జల్లి శైలజ హరినాథ్ గారు శ్రీ నందారెడ్డి నాయకత్వంలో పెద్ద ఎత్తున కార్యకర్తలతో కలిసి కెటిఆర్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు.2019 సం.లో మేడ్చల్ జెడ్పీటీసీ స్థానం జనరల్ కేటగిరీకి మారడం వల్ల టీఆర్ఎస్



జెడ్పీటీసీ టికెట్ శ్రీమతి శైలజ గారికి దక్కలేదు.ఇప్పుడు భారతదేశంలో బిజెపి పాలనలో మోడీ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితురాలైన శ్రీమతి శైలజ గారు బిజెపిలో చేరారని బిజెపి మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లంపేట్ గ్రామానికి చెందిన శ్రీ గౌరారం జగన్ గౌడ్ అన్నారు.శ్రీమతి జల్లి శైలజ హరినాథ్ గారు బిజెపిలో చేరడం, మేడ్చల్ పట్టణ బిజెపి అధ్యక్షురాలిగా భాధ్యత తీసుకోవడంతో బిజెపికి బలం చేకూరిందని అన్నారు.శ్రీమతి శైలజ గారికి జరిగిన అభినందన, సన్మాన కార్యక్రమంలో శ్రీ జగన్ గౌడ్ గారు ఆమెకు శాలువా కప్పి సన్మానం చేసారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బిజెపి రాష్ట్ర నాయకులు శ్రీ నారెడ్డి నందారెడ్డి గారు, మున్సిపాలిటీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్, ప్రేందాస్, సంతోష్ గుప్తా వంశీ రెడ్డి, ఈశ్వర్, మహేష్ గౌలికర్, మండల కార్యదర్శి కె.మహేష్ , గోపు నాగరాజు, బీజేవైఎం నాయకులు వంశీ, హరిబాబు రెడ్డి, అర్జున్, జాకట బాబు, పుష్ప మల్లారెడ్డి, టైలర్ రాజు, పురుషోత్తం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.శ్రీమతి జల్లి శైలజ హరినాథ్ గారు పార్టీలో చేరి, అధ్యక్ష బాధ్యత తీసుకోవడంతో మేడ్చల్ లో బిజెపి జవసత్వాలు పెరిగాయని నాయకులందరూ హర్షం వ్యక్తం చేసారు.


# ఎస్సీ వర్గీకరణ ను వెంటనే అమలు చేయాలి

**ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి**

అమరుల బలిదానాల పునాదుల మీద సిద్ధించిన తెలంగాణలో గత పాలకులు ఉద్యమకారులకు అన్యాయం చేశారని అలాంటి తప్పిదాలు పునరావృతం కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చాలని, ఎస్సీ కులాల న్యాయ బద్ధమైన వర్గీకరణ అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యవజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ కోరారు.సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో ఈనెల 29న తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ వ్యవస్థాపక రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం అధ్యక్షతన హైదరాబాద్ ఇందిరాపార్కులో నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల సభను విజయవంతం చేయాలని కోరుతూ జిల్లా నాయకులతో కలిసి పేట భాస్కర్ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈసందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల ప్రకారం ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు



ఇవ్వాలని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయ్యాలని, ప్రజాపాలనలో ప్రకటించిన రెండు వందల ఐబై గజాల స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయాలనే లక్ష్యంతో సభ ఏర్పాటు చేశామని ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయలని కోరారు. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన వెంటనే నిండు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ అమలు చేస్తామన్నారని, ఇకనైనా ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని పేట భాస్కర్ స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో టిపిఎస్ జేఏసీ, టిఎవైఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోనగిరి మల్లారెడ్డి, కొంగర పవన్, అధికార ప్రతినిధి దుమాల రాజ్ కుమార్, రైతు




విభాగం జిల్లా అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జెల రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు షాహేద్ మహ్మద్ షేక్,జగిత్యాల పట్టణ అధ్యక్షులు ఎనుగంటి మోహన్, కోరుట్ల అధ్యక్షులు శనిగారపు రాజేష్, బీమారం మండల అధ్యక్షులు బంగారు దీపక్, మేడిపల్లి మండల ఇంచార్జీ చిట్యాల రాజేష్, నాయకులు దుమాల గంగారాం, జంపాని శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏటిసి సెంటర్ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలి.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ఐటిఐ ప్రాంగణంలో ఏటీసీ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**




**కరపత్రం జనవరి -20:**
పెద్దపల్లి ఐటిఐ సెంటర్ ప్రాంగణంలో జరుగుతున్న ఏటిసి భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఐటిఐ ప్రాంగణంలో జరుగుతున్న ఏటిసి భవన నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 6 ట్రేడ్ లతో యువతకు ఉపాధి శిక్షణ అందించేందుకు ఐటిఐ ప్రాంగణంలో నిర్మిస్తున్న ఏటిసి ( అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, జనవరి నెలాఖరులోపు నిర్మాణ పనులు పూర్తి చేసి పరికరాలను అమర్చేందుకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు.6 ట్రేడ్ కోర్సులకు సంబంధించి పరికరాలు ఐటిఐ కు చేరుకున్నాయని, భవన నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తే 25 రోజులలో సంబంధిత పరికరాలను ఇన్ స్టాల్ చేసి యువతకు శిక్షణ తరగతులు ప్రారంభించవచ్చని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. చివరి దశలో ఉన్న భవన నిర్మాణ పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఐటిఐ ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇక కొత్త రేషన్ కార్డుల జాతర

**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**

తెలంగాణలో రేషన్ కార్డులు జారీ చేసి చాలా ఏళ్లు కావటంతో ప్రజలు పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకున్నారు.అయితే ప్రభుత్వం ఇటీవల ఓ లిస్టు విడుదల చేసింది. గ్రామాల వారీగా విడుదల చేసిన లిస్టులో చాలా మంది పేర్లు కనిపించటం లేదు. దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అన్ని అర్హతలు ఉన్నా.. రేషన్ కార్డులు లిస్టులో పేరు లేకపోవటంతో గందరగోళానికి గురవుతున్నారు. గ్రామ కార్యదర్శులను కలిసి తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు.గ్రామంలో దాదాపు 200 అప్లికేషన్లు ఇస్తే 20 మందికి మాత్రమే కొత్త రేషన్ కార్డులు మంజూరు ఉంటుందని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.దీనిపై ప్రతిపక్షాలు సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఏ ప్రతిపాదికన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నారో చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. కుల గణన సర్వే ద్వారా రేషన్




కార్డులు మంజూరు చేయటం దారుణమంటున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా జరుగుతుందన్నారు. కుల గణనతో పాటు ప్రజా పాలన అప్లికేషన్లు కూడా పరిగణలోనికి తీసుకొని రేషన్ కార్డులు మంజూరు చేస్తామన్నారు.లిస్టులో పేర్లు లేని వారు ఈనెల 21 నుంచి గ్రామసభల్లో మళ్లీ అప్లికేషన్లు పెట్టుకోవచ్చునని అన్నారు.తాజాగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా రేషన్ కార్డుల విషయమై కీలక ప్రకటన చేశారు. ఖమ్మం జిల్లా బనిగండ్లపాడులో ఆదివారం పర్యటించిన భట్టి, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికీ పారదర్శకంగా రేషన్ కార్డులు ఇస్తామని చెప్పారు. ఇందుకోసం ఇంకా ఎలాంటి జాబితా రెడీ కాలేదని తెలిపారు. ఏ లిస్టు అయినా గ్రామ సభల్లోనే తయారవుతుందని స్పష్టం చేశారు. రేషన్ కార్డుల విషయంలో ఎలాంటి వదంతులూ నమ్మొద్దని అన్నారు. ప్రస్తుతం ఉన్న లిస్టు ఫైనల్ కాదని చెప్పారు. లిస్టులో పేర్లు లేనివారు మళ్లీ అప్లయ్ చేసుకోవచ్చునని అన్నారు. అన్ని అంశాలను పరిశీలించిన తర్వాత గ్రామసభ ఆమోదంతోనే రేషన్ కార్డుల జారీ జరుగుతుందన్నారు.అర్హులైన జనం మాత్రం ఆశతో ఎదురు చూస్తున్నారు.

## మార్కెటింగ్ శాఖ ద్వారా చేపట్టిన పనుల వివిధ పనుల పురోగతిపై సమీక్ష

**- కిందిస్థాయి నుండి పై స్థాయి అధికారుల వరకు సమన్వయంతో పనిచేసినప్పుడే రైతులకు ప్రయోజనం - మంత్రి తుమ్మల**

**- ఉద్యోగస్తులందరు జవాబుదారీతనంతో పనిచేయాలి - మంత్రి తుమ్మల**

**కరపత్రం హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి జనవరి 2**

మార్కెటింగ్ శాఖ ద్వారా చేపట్టిన వివిధ పనుల పురోగతిపై మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావుగారు తేది: 20.01.2025 నాడు వ్యవసాయ మార్కెటింగ్ సంచాలకులు శ్రీ ఉదయ్ కుమార్ గారితో, రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంచాలకులు ఈ ఆర్థిక సంవత్సరం డిసెంబర్ వరకు మార్కెటింగ్ ఫీజు వసూళ్లలో వివిధ మార్కెట్ల పురోగతి, పత్తి సేకరణ వివరాలతో పాటు మార్కెటింగ్ శాఖ ద్వారా వివిధ మార్కెట్లలో చేపట్టిన పనుల పురోగతిని మంత్రిగారికి వివరించారు. గౌరవ మంత్రివర్యులు జిల్లాల వారిగా మార్కెట్లవారిగా పనుల పురోగతి, పత్తి మరియు మిర్చి పంటల కొనుగోళ్లకు సంబంధించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో మార్కెట్లకి సంబంధించి వార్తలు వచ్చినప్పుడు స్పందించాల్సిన బాధ్యత ఉందని, ఒకవేళ పరిష్కారం వారి స్థాయిలో లేనట్లయితే ప్రభుత్వ దృష్టికి తేవాలని సూచించారు. కింది స్థాయి నుండి పై స్థాయి వరకు ఉద్యోగులందరు సమన్వయంతో పనిచేసినప్పుడే రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. మార్కెటింగ్ ఇంజనీరింగ్ విభాగంలో చేపట్టిన పనుల పురోగతి అంత ఆశాజనకంగా లేవని, ప్రతి నెలకోసారి పనుల పురోగతిని సమీక్షించి, నివేదిక ఇవ్వాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, ప్రాముఖ్యతను బట్టి పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. ఇప్పటిదాకా 25 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి సేకరణ లక్ష్యంగా పెట్టుకొని, 18 లక్షల మెట్రిక్ టన్నులు పత్తిని మద్ధతు ధరకు సేకరించామని అధికారులు తెలియజేయగా, దానికి మంత్రివర్యులు స్పందిస్తు, ఇంకా రైతుల వద్ద మిగిలి ఉన్న పత్తిని కూడా రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సేకరించాలని ప్రతి మార్కెటింగ్ సెక్రటరి ఒక పత్తి సేకరణే కాకుండా ప్రతిరోజు మార్కెట్లకు వచ్చే వివిధ రకాల పంట ఉత్పత్తుల అమ్మకాలలో రైతుల పక్షాన ఉండి, వారికి గిట్టుబాటు ధరలు కల్పించే విషయంలో చొరవ చూపాలని ఆదేశించారు. ఫిర్యాదుల విభాగానికి అందే సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించే బాధ్యత తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. అదేవిధంగా ఫిర్యాదులలో ఎవరిదైన తప్పని తేలితే తగుచర్యలు చేపట్టడానికి అవసరమైతే కమిషన్ ఏజేంట్స్ మరియు జిన్నింగ్ మిల్లుల లైసెన్సులు రద్దు చేయడానికైన, ఒకవేళ ఉద్యోగస్తుల ప్రమేయం ఉన్నట్టు తేలితే వారిమీద క్రమశిక్షణ చర్యలు తీసుకోవడానికి కూడా ఈ ప్రభుత్వం వెనుకాడదని స్పష్టం చేశారు. జిల్లా మార్కెటింగ్ అధికారులు తమ జిల్లా పరిధిలోని మార్కెట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని, వచ్చే సమీక్ష సమావేశానికి రాష్ట్ర స్థాయి అధికారులు పూర్తి నివేదికలతో సిద్ధంగా ఉండాలని, ప్రభుత్వపరంగా ఉద్యోగస్తులకు కావాల్సిన సహాయ సహకారాలు అందించే బాధ్యత తమదని, రైతుల హక్కుల పరిరక్షించే బాధ్యత మార్కెటింగ్ శాఖ అధికారుల మీద ఉందని, ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తించి పనిచేయాలని హితవు పలికారు.

# మహిళ సాధికారత ప్రతిఒక్కరి బాధ్యత ...

**కరపత్రం పాలకుర్తి జనవరి 20**

పాలకుర్తి మండల పరిషత్ కార్యాలయం లో సోమవారం రోజున జిల్లా సంక్షేమ అధికారి శ్రీ.. పి. వేణు గోపాల్ గారి ఆధ్వర్యంలో జిల్లా మహిళ సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ శక్తి పథకం మహిళల సాధికారత కోసమని గ్రామంలోని వివో సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బాలికల రక్షణ, విద్య, లింగ నిర్ధారణను నివారించేందుకే 'బేటీ బచావో.. బేటీ పడావో' పథకాన్ని కేంద్ర ప్రభుత్వంఅమలుచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలపై పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులు వాటిపై పని చేస్తున్న చట్టాలు, టోల్ ఫ్రీ నెంబర్స్, మహిళలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు మొదలైన అంశాలను గురించి అవగాహన




కల్పించారు. మహిళలపై పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులు వాటిపై పని చేస్తున్న చట్టాలు, మహిళ ల కోసం పని చేసే సఖి (181) సెంటర్ యొక్క సేవలు, వివాహ నమోదు చట్టం, సోషల్ మీడియా అవగాహన, లింగ సమానత్వం ,టోల్ ఫ్రీ నెంబర్స్, బ్యాంకింగ్ ఉపయోగాలు , ఆర్థిక అక్షరాస్యత అవగాహన మరియు పథకాలు మరియు ఉన్నత విద్య మొదలైన అంశాలను గురించి అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో MPDO - శ్రీ అల్లం పూర్ణ చంద్ర రావు, APO - శ్రీ. కొమురయ్య VOA- CH. లావణ్య , కమిటీ సభ్యులు పాల్గొన్నారు

కరపత్రం
తెలుగు దిన పత్రిక
మంగళవారం జనవరి 21 2025

# కుంభమేళాలో.. న్యాచురల్ బ్యూటీ!



**కరపత్రం డెస్క్ జనవరి 20:**

త్రివేణీ సంగమమైన ప్రయాగ్‌రాజ్ జనసంద్రాన్ని తలపిస్తోంది. వేద మంత్రోచ్చారణలు, భక్తకోటి పుణ్యస్నానాలతో గంగా నదీ పుష్కర ఘాట్లు కోలాహలంగా కనిపిస్తున్నాయి. ఎక్కడెక్కడి నుంచో తరలివచ్చిన పలువురు ప్రముఖులు, ఆధ్యాత్మిక గురువులు, సాధువులు, సామాన్యులు మహా కుంభమేళాలో పునీతులవుతున్నారు. యాపిల్ మాజీ సీఈవో స్టీవ్ జాబ్స్ భార్య లారెన్ పావెల్, సాధ్విగా మారిన మోడల్ హర్ష రిచారియో.. మొదలైన వారు ఈ మహా వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలవడం చూశాం. అయితే పూలు, పూసల దండలు అమ్మే ఓ అమ్మాయి ప్రస్తుతం ఈ మహోత్సవంలో అందరి దృష్టిలో పడింది. పెద్ద కళ్లు, అమాయకపు చూపులతో.. అందంగా ఉన్న ఈ అమ్మాయి వీడియో ప్రస్తుతం నెట్టింట వైరలవుతోంది.

పుష్కరానికోసారి జరిగే మహా కుంభమేళాలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తుంటుంది. సాధువులు, సన్యాసుల్లో కొందరు విభిన్న వేషధారణలో ఈ వేడుకలో పాల్గొనడం మనకు తెలిసిందే. వీళ్ల జాబితాలో ఈ అమ్మాయి కూడా చేరిపోయిందిప్పుడు.

మెరిసే కళ్లతో..!

చామన ఛాయలోనే ఉన్నప్పటికీ తన ముఖం ఎంతో కళగా ఉంది. గోధుమ వర్ణంలో మెరుస్తున్న కళ్లకు కాటుకతో మరింత సొగసు తీసుకొచ్చిందీ అమ్మాయి. పొడవైన ముక్కు, మెడలో మూడు వరుసల ముత్యాల దండలు.. సంప్రదాయ ఆహార్యానికి తోడు నవ్వితే రత్నాలను తలపించే చక్కని పలువరుస.. ఇవన్నీ ఆమెను కుంభమేళాలో ప్రత్యేక ఆకర్షణగా నిలిపాయి. పుణ్యస్నానానికి వచ్చిన భక్తులకు పూలు, పూసల దండలు, రుద్రాక్ష మాలలు, చేతికి కట్టుకునే దారాలు అమ్ముతున్న తనను చూసిన ఓ వ్లాగర్, యూట్యూబర్.. ఆమెను నెట్టింట స్టార్‌గా మార్చేశాడు.

వ్లాగర్‌గా రాణిస్తున్న శివం పల్లెటూరు వాతావరణం, పల్లె ప్రజలకు సంబంధించిన వీడియోలు తీస్తుంటాడు. పూలు, పూసల దండలు అమ్మే ఈ అమ్మాయిని చూసిన అతడు.. బేల చూపులు చూస్తూ, అమాయకంగా కనిపించే ఈ అందగత్తెను అందరికీ పరిచయం చేయాలనుకున్నాడు. చేతిలో పూలు, పూసల సంచితో యాత్రికులు, సాధువులు బస చేసిన ప్రాంతంలో తిరుగుతున్న ఆమెను వీడియో తీశాడు. తన ఊరు, పేరు తెలుసుకునే ప్రయత్నం చేశాడు. కానీ, ఆమె చిన్నగా నవ్వుతూ సమాధానం దాటవేసింది. తాను తీసిన వీడియోల్ని శివం ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టగా అవి క్షణాల్లో వైరలయ్యాయి. సహజంగానే చాలా అందంగా కనిపిస్తున్న ఆమెను చూసి ఫిదా అయిన పలువురు 'కుంభమేళాలో న్యాచురల్ బ్యూటీ' అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఇప్పటికే ఈ విలేజ్ బ్యూటీ వీడియోకు 10 లక్షలకు పైగా లైక్స్ వచ్చాయంటే మామూలు విషయం కాదు కదా.. మరి ఈ వీడియో మీరూ చూసేయండి..!




# ఉద్యోగిని సంతోషమే... ఉత్పాదకతకు మేలు!

**కరపత్రం డెస్క్ జనవరి 20:**

ఉదయం లేచింది మొదలు ఉరుకులు, పరుగులే. పిల్లల్ని స్కూల్‌కి తయారుచేయడం దగ్గర్నుంచీ పెద్దవాళ్లకు అన్నీ సమకూర్చేదాకా ఒకటా రెండా ఎన్ని పనులో. ఇవికాక కెరియర్‌లో రాణించాలన్న తపన మరోవైపు. వీటన్నింటి మధ్యా రోజెలా గడిచిపోతుందో కూడా తెలియదు. ఇది సరిపోదని ఉత్పాదకత మెరుగుపడాలంటే పనిగంటల్ని పెంచాలంటున్నారు కొందరు ప్రముఖులు. ఇందుకు తమ జీవితాల్నే ఉదాహరణగా చెబుతున్నారు. దీనివల్ల ఒత్తిడి మరింత పెరుగుతుందే తప్ప, ఉపయోగం ఉండదు అంటోందీ తరం.

ఇప్పటి పరిస్థితుల్లో రోజులో 10 గంటలు వృత్తిగత జీవితానికి కేటాయిస్తున్న వారే అధికం. అవసరాలరీత్యా ఇంతకన్నా ఎక్కువసేపు పనిచేసే మహిళలూ లేకపోలేదు. సెలవు రోజుల్లోనూ ఇంటి దగ్గరన్నుంచీ సేవలందిస్తున్నారు. దీనికితోడు ప్రత్యేకించి మరీ పనిగంటల్ని పెంచితే... ఒత్తిడి పెరిగి శారీరక, మానసిక సమస్యలు ఎక్కువవుతాయి. అందుకే దీనికి బదులు సృజనాత్మకతకు ప్రాధాన్యం ఇవ్వమంటోందీ తరం. ఇష్టంతో చేస్తే ఎంతపనైనా త్వరగా అయిపోతుంది. అలాంటి వాతావరణాన్ని సృష్టించమంటున్నారు. ఉద్యోగినుల నైపుణ్యాలను మెరుగుపరిచే దిశగా కృషి చేయమంటున్నారు.

మహిళ ఎంత ఉన్నతస్థానంలో ఉన్నా కుటుంబ బాధ్యతల్లో తానే ముందుంటుంది. చిన్నాపెద్దా ఎవరికి బాగోకపోయినా దగ్గరుండి చూసుకోవాలి. దాంతో ఆఫీసుకి సెలవు పెట్టాల్సిన పరిస్థితులూ ఎదురవుతున్నాయి. దీనివల్ల ప్రమోషన్స్, ప్రాజెక్టులు తీసుకోవడం, లీడర్‌షిప్ లాంటి అంశాల్లో వెనకబడుతున్నారు. వీటిని పరిగణనలోకి తీసుకుని కొన్ని వెసులుబాటులు కల్పిస్తే వాళ్లూ పురుషులతో సమానంగా ఉత్పాదకతను అందిస్తారు.

ఏ పని పూర్తిచేయాలన్నా ఇప్పటికీ కొన్ని కార్యాలయాల్లో పాతపద్ధతులే ఆచరణలో ఉన్నాయి. వీటివల్ల చాలా సమయం వృథా అవుతోంది. అలాకాకుండా కొత్తవాటినీ, సాంకేతికతనీ అందిపుచ్చుకునే అవకాశాల్ని యాజమాన్యం కల్పించాలి. దీనివల్ల స్మార్ట్‌వర్కింగ్ అలవాటవుతుంది. ఫలితాలూ తొందరగా వస్తాయి.

కార్పొరేట్ ఉద్యోగాల్లో ఉన్నతస్థానాల్లో పురుషులే ఎక్కువ. మహిళలు ఒకవేళ ఉన్నా జీతంలో వ్యత్యాసం ఉంటుంది. ఈ లోపాల్ని సవరించి, నాయకత్వ హోదాలో మహిళల సంఖ్యను పెంచితే ఆయాసంస్థల ఉత్పాదకత ఎక్కువగా ఉన్నట్లు ఇప్పటికే పలు అధ్యయనాలు చెబుతున్నాయి. కాబట్టి ఆ దిశగా దృష్టిపెడితే మేలు అంటోందీ తరం.



# స్క్రోలింగ్ చెడ్డదా?

**కరపత్రం డెస్క్ జనవరి 20:**

బస్‌లో కూర్చున్నా, బస్టాప్‌లో నిల్చున్నా... చాలామంది అమ్మాయిలు చేసేపని మొబైల్ చూడడమే. వీడియోలను పైకీ కిందకీ స్క్రోల్ చేస్తూ ప్రపంచాన్నే మర్చిపోతుంటారు. ఇందుకు ఉద్యోగినులు, గృహిణులు ఎవరూ అతీతులు కాదు.

బస్‌లో కూర్చున్నా, బస్టాప్‌లో నిల్చున్నా... చాలామంది అమ్మాయిలు చేసేపని మొబైల్ చూడడమే. వీడియోలను పైకీ కిందకీ స్క్రోల్ చేస్తూ ప్రపంచాన్నే మర్చిపోతుంటారు. ఇందుకు ఉద్యోగినులు, గృహిణులు ఎవరూ అతీతులు కాదు. అంతలా ఏముంటుంది అందులో... అసలు స్క్రోలింగ్ మంచిదా? చెడ్డదా? నిపుణులు ఏం చెబుతున్నారంటే...

30ఏళ్ల శ్వేత ఓ సంస్థ సీఈఓ. బిజీబిజీ మీటింగ్‌ల తరవాత ఆమె చేసే పని ఫోన్‌లో ముద్దొచ్చే పిల్లలు, పప్పీల వీడియోలు కాసేపు చూడడమే. అలసిపోయిన ఆమెకు సాంత్వన అందులోనే దొరుకుతుంది మరి...

రమ్య గృహిణి. ఇద్దరు బిడ్డల తల్లి. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఇంటిపనులతో సమయమే తెలియదామెకు. పిల్లలు నిద్రపోయాక కాసేపు కుర్చీలో కూర్చొని తనకిష్టమైన కార్యక్రమమేదో చూస్తుంది. ఎందుకంటే... రోజులో తనకు దొరికే 'మీ టైమ్' అదే కాబట్టి.

రమ్య, శ్వేతనే కాదు చాలామంది ఆడవాళ్లు తక్షణ ఉపశమనంకోసం ఫోన్‌నే ఎంచుకుంటున్నారు. వాళ్లను పని ఒత్తిళ్లనుంచి బయటపడేసే 'మైక్రో బ్రేక్'లివే. ఇవే థెరపీలానూ పనిచేస్తాయని పరిశోధనలూ సూచిస్తున్నాయి. సరదా, జంతువుల వీడియోలను చూసినప్పుడు మనలో ఒత్తిడి, ఆందోళనలు తగ్గి, ఆక్సిటోసిన్ హార్మోన్లు విడుదలవుతాయి. అలానే, ఇల్లు సర్దుకోవడంలాంటి వీడియోలు చూసినప్పుడు డొపమైన్ రిలీజ్ అయ్యి, సంతృప్తిగానూ అనిపిస్తుంది. ఇక ప్రకృతి అందాలను చూసినప్పుడు అది వర్చువల్‌గా అయినా సరే... ఉల్లాసం కలుగుతుందన్నది 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్' పరిశోధనల సారాంశం.

ఎప్పుడు ప్రమాదమంటే...

సామాజిక మాధ్యమాల్లో మనకు ఉపయోగపడేవే కాదు అవసరం లేని, భయాందోళనలు కలిగించే రకరకాల వార్తలు, హింసను పెంచే వీడియోలు కోకొల్లలు. వాటన్నింటినీ చదువుతూ, చూస్తూ పోతుంటే ఆందోళన, అనవసరపు కోపం, చిరాకు, ఫియర్ ఆఫ్ మిస్సింగ్ అవుట్ (ఫోమో) లాంటి మానసిక సమస్యల బారిన పడే ప్రమాదం ఉంది. అందుకే, మైండ్‌ఫుల్ కంటెంట్ ఎంచుకోవడం ముఖ్యం. ఫోన్ ముట్టుకున్నప్పుడే... చూడబోయే వీడియోలు ఆనందాన్ని కలిగిస్తాయా? లేదా మరింత ప్రతికూల ఆలోచనల్లోకి నెట్టేస్తాయా? అన్నది మనకు మనం ప్రశ్నించుకోవాలి. అలా అని ఈ వీడియోలే ఒత్తిడిని పూర్తిగా తొలగించే సాధనాలా... అంటే కాదు. నిద్ర, వ్యాయామం, సామాజికబంధాలు, స్నేహితులు, కుటుంబం... ఇవే ప్రధాన సంతోష ఉత్ప్రేరకాలు. కాకపోతే, ఇలాంటి వీడియోలు అప్పటికప్పుడు ఆనందాన్నిచ్చేవి. ఏదేమైనా ఫోన్... రెండువైపులా పదునున్న కత్తి. కాబట్టి దాన్ని అవసరం మేరకు వినియోగించుకున్నప్పుడే ఆరోగ్యంగా ఆనందంగా ఉంటాం.

